క్లుప్తంగా

పూర్వవిద్యార్థులే దాతలు..రూ.లక్ష విరాళం



దాచేపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆదివారం విరాళం అందజేశారు. షేక్ పెద్ద సైదు హుస్సేన్, షేక్ చిన్న సైదు హుస్సేన్, షేక్ ఖాసీం పీర, షేక్ మస్తాన్‌వలి లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు అందించారు. వీరిని హెచ్ఎం శైలజ, కమిటీ సభ్యులు కొత్త మధు, గడిపూడి సాంబశివరావు, పల్లపు వెంకటేశ్వర్లు, జక్కుల వీరాస్వామి తదితరులు అభినందించారు.

16 రోజుల పండుగ ప్రత్యేక పూజలు

గురజాల: మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో వేంచేసిన శ్రీ భద్రావతి సమేత భావనా రుషి కల్యాణ మహోత్సవాలు గత నెల 28న ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఆదివారం 16 రోజుల పండుగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని నగర పంచాయతీ కమిషనర్ మోహన్ శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని, పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు సత్కరించారు. జంజనం తిరుపతిరావు, శిరసాల శివ గోవిందరావు, కాకుమాను శ్రీనివాసరావు, దుర్గి రమేష్, శిరసాల వీరాంజనేయులు, వేశాల శివయ్య, గోలి సైదులు తదితరులు స్వామివారిని దర్శించుకొన్నారు.

నూర్ మసీద్ ప్రారంభం



దాచేపల్లి: మండలంలోని గామాలపాడు గ్రామంలో నిర్మించిన నూర్ మసీద్‌ను సర్పంచ్ జంగా సురేష్ ముస్లిం మతపెద్దలతో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఐక్యంగా ఉండాలని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ ఆదాంసాహెబ్, ఉప సర్పంచ్ షేక్ పెద్ద హుస్సేన్, మాజీ ఉప సర్పంచ్ సైదు మస్తాన్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చాప శేషయ్య, వార్డు మెంబర్ రసూల్, మతపెద్దలు వసీం, సైదు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల తల్లిదండ్రుల ఆందోళన..

కారెంపూడి: ఇద్దరు ఆరో తరగతి విద్యార్థినులతో మరుగుదొడ్డి క్లీన్ చేయించడంతో అస్వస్థతకు గురైన ఘటన స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురైన బాలికల తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని ఆదోళన వ్యక్తం చేశారు. తమతో పనులు చేయిస్తున్నారని, ఉడకని భోజనం వడ్డిస్తున్నారని, ఒకరిద్దరు టీచర్లు కొడుతున్నట్లు విద్యార్థినులు ఈ సదర్భంగా చెప్పారు. పిల్లలు మరుగుదొడ్డి క్లీనింగ్‌లో స్వీపర్‌కు సహకరించిన మాట వాస్తవమేనని, అప్పుడు వచ్చిన దుర్వాసన పడక పిల్లలిద్దరు వాంతులు చేసుకున్నారని ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శైలజ ఒప్పుకున్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని, పిల్లల్ని కొడుతున్నారనే విషయాన్ని కూడా విచారిస్తానని ఆమె చెప్పారు. ఇదిలా ఉంటే ఈ ఘటనపై ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగయ్య విచారణ నిర్వహిస్తున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పిడుగురాళ్ల:కార్క్‌బాల్ క్రికెట్‌కు మరింత ఆదరణ పెరగాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కె. వినాయకం పేర్కొన్నారు. పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో భారత వనిత వార పత్రిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కార్క్‌బాల్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ కార్క్ బాల్‌తో క్రికెట్ గతంలో చూశామని, నేడు కార్క్ బాల్ కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వనిత శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళి, నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్లు వీరే

గురజాల: మండలాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లు నియామకం జరిగింది. కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి శనివారం ఆదేశాలు జారీ అయ్యాయి. గురజాల మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా తాయా సాయిరాం నాయుడు, కో-కన్వీనర్లుగా మణీదీప్, కర్రా నాని, వర్రా వెంకటరెడ్డి, షేక్ రహమాన్ నియమితులయ్యారు. మాచవరం మండల కన్వీనర్‌గా వెలిశాల రామకృష్ణ, కో-కన్వీనర్లుగా భిక్షు, చంద్ర హాస్, కె.రాజు, జక్కుల కొండలు, పిడుగురాళ్ల మండల కన్వీనర్‌గా షేక్ మాబు, కో-కన్వీనర్లుగా అరుణ, ఇర్ల శివ, పసుపులేటి అశోక్, ఎ.తరుణ్‌రెడ్డిలను నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు అభినందించారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ముస్లిం, మైనార్టీల సంక్షేమాభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తురకపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి, వారి ఉన్నతికి తోడ్పాటు అందించినట్లు గుర్తుచేశారు. రిజర్వేషన్ ఫలితంగా విద్యా, ఉద్యోగ, ఉపాధిలో ఎంతో మందికి మేలు జరిగిందన్నారు. అదేబాటలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యం కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. టీడీపీ పాలనలో ముస్లింలకు మంత్రి వర్గంలో కనీసం స్థానం కల్పించలేదని విమర్శించారు. నేడు సీఎం వైఎస్ జగన్ ముస్లింలకు మంత్రి వర్గంలో సముచిత స్థానంతో పాటు అనేక ఉన్నత పదవులు కేటాయించినట్లు చెప్పారు. గురజాల నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు ఉన్నత పదవులు, సముచిత స్థానం కల్పించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. గురజాల నియోజకవర్గంలో జల జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు చేయించి, పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నూరు శాతం అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించి, పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందించిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. వాటిని పరిష్కరించేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, ఎంపీడీఓ వై.రాజగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఈఓపీర్డీ వెంగళరావు, మండల కన్వీనర్ సింగరయ్య, జడ్పీటీసీ శివ యాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి , వైస్ ఎంపీపీ చింతపల్లి సన్నే, సచివాలయ కన్వీనర్లు షేక్ రఫీ, దస్తగిరి, ఆప్టికల్ బాషా, మీరాభి, స్థానిక నాయకులు అమీర్, మోటమాబు, సమీవుల్లా, సుభాని, అలాభక్షు, మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం ఉన్న ప్రాంతం సుభిక్షం

పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

విజయపురిసౌత్: ఎక్కడైతే భక్తి భావాలు ఎక్కువగా ఉంటాయో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల గ్రాంట్ అందజేస్తానని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కరంటోత్ పాండునాయక్‌కు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలయం వద్ద బంజారా పాగతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ఎంపీపీ బూడిద శ్రీను, జడ్పీటీసీ మల్లుస్వామి, నంగారా భేరి సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్, వైఎస్సార్ సీపీ గిరిజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణావత్ నాగేశ్వర నాయక్, కొళ్ళకుంట నీటి సంఘం అధ్యక్షుడు మూఢావత్ బాలాజీనాయక్, సర్పంచ్‌లు కేతావత్ శ్రీనునాయక్, కర్రా చిన్న రంగయ్య, రమావత్ మాధ్యానాయక్ పాల్గొన్నారు.

ఏకలవ్య విగ్రహావిష్కరణ

వెల్దుర్తి:మండలంలోని మండాది గ్రామంలోని ఎరుకల కాలనీలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఏకలవ్య రాష్ట్ర కమిటీ చైర్మన్ పాలపర్తి గాయత్రిదేవి, శ్రీనివాసులు, మొగిలి రమణయ్య, మేడా గోపీ, జాలగిరి లీలాశంకర్, సర్పంచ్ శీలం సైదారెడ్డి, నాయకులు చిన్నపురెడ్డి చిన మల్లారెడ్డి, కామిరెడ్డి లింగారెడ్డి, బి.లింగారెడ్డి, శీలం చిన సైదారెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీ కాంతారావు, కామంచి కొండలు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

రవి కిశోర్‌రెడ్డి సేవలు ప్రశంసనీయమం

రెంటచింతల: స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు శ్యామల రవికిశోర్‌రెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవలు ప్రసంశనీయమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మీ సేవ కేంద్రం వద్ద రవికిశోర్‌రెడ్డి సహకారంతో ఫ్రెండ్స్ ఇన్ నీడ్ పౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఏర్పాటు చేసిన హెపటైటీస్ బి అండ్ సీ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొంతిరెడ్డి నర్శిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్, పౌండేషన్ గౌరవ అధ్యక్షుడు మద్దిరాల కృష్ణారెడ్డి, అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన నాయకులు మోర్త ఉమ, పార్టీ నాయకులు శ్యామల పున్నారెడ్డి, చింతా శివారెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు శంకుస్థాపన

దుర్గి: దుర్గి బస్టాండ్ కూడలిలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మాజీ ఉప రాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆదివారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. విగ్రహాలను ఏర్పాటుకు ముందుకొచ్చిన స్థానిక ఆంధ్ర లూథరన్ చర్చి సంఘం నాయకులను ఆయన అభినందించారు. సర్పంచ్ చాట్ల శాంతా రమేష్, ఎంపీటీసీ కటకం గోపాల్, పార్టీ నాయకులు కటకం చిన వెంకటయ్య, శెట్టిపల్లి కోటేశ్వరరావు, గూడ రామకృష్ణ, కపలవాయి వెంకటప్పయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

15న సంత్ సేవాలాల్ జయంతి



యడ్లపాడు: మండలంలోని బోయపాలెంలో ఈ నెల 15న సుగాలీల మూల పురుషుడు సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్ని నిర్వహించనున్నట్లు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి. శ్రీనునాయక్ తెలిపారు. వేడుకల గోడపత్రికలను స్థానిక సుగాలీ కాలనీలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ వేడుకల్ని విజయవంతం చేయాలని సుగాలీలను కోరారు. కార్యక్రమంలో బి. చిన్నానాయక్, వి. సూర్యనాయక్, ఎన్. పాములనాయక్, వి. లక్ష్మణ్‌నాయక్, వెంకటకృష్ణానాయక్, ఎం. గోపి, భూక్యా శృతిబాబు, ఆర్. శిరీషాబాయి పాల్గొన్నారు.

అథ్లెటిక్ అనూషకు ఆర్థిక సాయం

సత్తెనపల్లి: అథ్లెటిక్ అనూషకి సత్తెనపల్లి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ ఆదివారం రూ.20 వేలు ఆర్థిక సాయం స్థానిక వైద్యశాలలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన మల్లాల అనూష నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయి అథ్లెటిక్‌గా ఎన్నో పతకాలు సాధించి, ఇప్పుడు ఏషియన్ గేమ్స్‌కి క్వాలిఫై అయ్యిందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో శిక్షణ తీసుకుంటున్న అనూష ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని స్నేహితుడి ద్వారా తెలుసుకొని.. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు రూ.6 వేలు, మచ్చా తిరుపతిరావు రూ.5 వేలు, కొత్త రామకృష్ణ రూ.9 వేలు మొత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అనూషని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ రాజమోహన్ రెడ్డి, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి సేవకుల రక్తదానం



నరసరావుపేట ఈస్ట్: సత్తెనపల్లి రోడ్డు రంగావారి వీధిలోని శ్రీసత్యసాయి మందిరంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పల్నాడు జిల్లా శ్రీసత్యసాయి సేవాసంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో శ్రీసత్యసాయి యువజన విభాగం ప్రతినిధులు 30మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర యూత్ కో-ఆర్డినేటర్ కె.సాయిప్రదీప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు సీహెచ్.ఉమాధవ్, కన్వీనర్ ఏ.వి.హరినాథబాబు, రామకృష్ణ సాయి పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ దయానిధి సిబ్బందితో వైద్యసేవలు అందించారు.

విపత్తుల సమయంలో వలంటీర్లది కీలకపాత్ర



మాట్లాడుతున్న దిశ సీఐ సుభాషిణి

నరసరావుపేట రూరల్: విపత్తుల సమయంలో వలంటీర్ల పాత్ర కీలకమని దిశ పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిణి తెలిపారు. కోటప్పకొండ ఎస్ఆర్‌టీపీ శిక్షణ కేంద్రంలో ఆపదమిత్ర కార్యక్రమంపై నిర్వహిస్తున్న తరగతుల్లో ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చేరువలో ఉన్న వలంటీర్లు, ఆశ వర్కర్ల వ్యవస్థలను అనుసంధానం చేసి పనిచేయడం ద్వారా విపత్తుల్ని సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. విపత్తుల సమయంలో మొదటి ప్రాధాన్యతగా వైద్యం, ఆహారం అందించాలని సూచించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ కె.నాగేశ్వరరావు, డీఆర్పీ డి.నాగేశ్వరరావు, జిల్లాలోని ఆశవర్కర్లు, వలంటీర్లు, దిశ మహిళా పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సొలసలో నూరుల్ హుదా మసీదు ప్రారంభం



హుదా సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన మసీదు

యడ్లపాడు: మండలంలోని సొలసలో నూతనంగా నిర్మించిన నూరుల్ హుదా మసీదు ఆదివారం రాత్రి ప్రారంభించారు. చిలకలూరిపేటకు చెందిన హుదా ధార్మిక సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు సెంట్ల విస్తీర్ణంలో రూ.15 లక్షలతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మసీదు ప్రారంభోత్సవానికి చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ తలహాఖాన్, హుదా సొసైటీ వ్యవస్థాపకుడు పఠాన్ అబ్బాస్‌ఖాన్‌నద్వి, గుంటూరు, విజయవాడకు చెందిన మత, గ్రామపెద్దలు హాజరయ్యారు. దువా చేసి మసీదును ప్రారంభించారు. అనంతరం మసీదు ప్రాంగణంలో ఖురాన్ వాక్యాలను, అనంత కరుణామయుడు అల్లాహ్ ఆదేశాలను మతపెద్దలు వివరించారు. హుదా చైర్మన్ అబ్బాస్‌ఖాన్‌నద్వి మాట్లాడుతూ యడ్లపాడు మండలంలో హుదా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఆరో మసీదు సొలస గ్రామంలోనిదని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల మసీదులు నిర్మించడంతో పాటు పేదలకు విద్యా, వైద్యం ఇతర సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న వారికి భారీ అన్నదానం నిర్వహించారు.

వైభవంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

నరసరావుపేట ఈస్ట్: సత్తెనపల్లి రోడ్డులోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 42వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకల్లో భాగంగా ఉదయం సాయినాథుడికి కాకడా హారతి, పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భోజనశాల నిర్మాణ దాత యు.సుబ్బారావు, సౌజన్య దంపతులు తొలిరోజు కార్యక్రమంలో భాగంగా సాయి నామ ఏకాహంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సోమవారం నిర్వహించనున్న సాయినాధుని ప్రథమ పూజలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని పూజాధికాలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ ప్రతినిధి దుర్గాబాబు తెలిపారు.

అమ్మవారి చలువతో.. కొలువు



అమ్మవారి చిత్రపటాన్ని ఈఓకు అందజేస్తున్న గాయత్రీ

దుర్గి: అమ్మవారి చలువతో..కొలువు సాధించిన ఓ విద్యార్థిని తన భక్తిని చాటుకుంది. అడిగొప్పల శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి ఆలయాన్ని గుంటూరుకు చెందిన శంకు సాయి గాయత్రీ ఆదివారం దర్శించుకొంది. బీటెక్ పూర్తి చేసుకొని ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన గాయత్రీ.. తన కోరికలను నెరవేర్చిన అమ్మవారిపై తన భక్తిని చాటుకుంది. తండ్రి వెంకటరమణ ప్రోత్సాహంతో 45 రోజులు పాటు స్వహస్తాలతో అమ్మవారి చిత్రపటాన్ని తయారు చేసింది. తయారీకి 20 వేలు ఖర్చు అయినట్లు వివరించింది. అమ్మవారి సన్నిధిలో ఈవో శ్రీగిరి రాజు నరసింహబాబుకు చిత్రపటాన్ని అందజేసింది. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గాయత్రి ప్రతిభను ఈఓ, ఆలయ సిబ్బంది అభినందించారు.

ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మహిళకు బుక్ లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

దుర్గి: బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసి వారి అభివృద్ధికి తోడ్పడటమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అడిగొప్పల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పిన్నెల్లి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి పథకం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి గత మూడున్నరేళ్ల పాలనలో పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో ఇదే రకమైన లబ్ధిని ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో దోచుకో.. దాచుకో.. పంచుకో అనే సిద్ధాంతంతో పరిపాలన సాగిందని విమర్శించారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాలి రామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏచూరి సునీత సాయి శంకర్, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, ఊరు బండి యోగయ్య, ఎంపీటీసీ షేక్ హుస్సేన్, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, పార్టీ సీనియర్ నాయకులు నల్లబోతు వెంకటేశ్వర్లు, కొనకంచి బాబు, నాలి శీను, కటకం చిన వెంకటయ్య, నాగేండ్ల లక్ష్మీనారాయణ, మైలవరపు మహేష్ , షేక్ నాగుల్ మీరా, మాచర్ల జార్జి, గుండాల వెంకటరామయ్య, రాయల మధు, వేముల సత్యనారాయణ, దుర్గి ఎంపీటీసీ కటకం గోపాల్, మక్కిన వెంకటేశ్వర్లు, జక్కా రమేష్, తోట వాసు, షేక్ జానీ పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీ బ్రహ్మణ సంఘం నేతలు

దుర్గి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నేతగా చేపట్టిన పాదయాత్రలో నాయీ బ్రాహ్మణులను దేవదాయశాఖ పాలక మండలి సభ్యులుగా నియమిస్తామని ఇచ్చిన హామీని అమలుచేసి, తమకు తగిన గౌరవాన్ని కల్పించారని, ఆయనకు జీవితాంత రుణపడి ఉంటామని నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు అన్నారు. ఆదివారం శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయం ఆవరణలోని కేశ ఖండన శాల వద్ద సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా భజంత్రీలుగా, కేశఖండన శాలలో తమ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు తమ బాధలను తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని, పైగా గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ సామాజిక వర్గానికి చెందిన నాయకులపై అనవసర రాద్ధాంతం చేశారని గుర్తు చేశారు. జీఓ నెంబర్ 3 ప్రకారం ప్రతి దేవాలయంలో పాలక మండలి సభ్యునిగా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను నియమించడం చరిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జీఓను వెంటనే అమలు పరిచి ద్వారకా తిరుమల పాలక వర్గంలో తమ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి అవకాశం కల్పించడంపై వారు కతజ్ఞతలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌కు అండగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కృష్ణ, పురం చెన్నకేశవరావు, మాచర్ల లక్ష్మీనారాయణ, ఎం. శ్రీనివాసరావు, అనిల్, ఏడుకొండలు, ధరణికోట బాజీ, తెంపల్లి సుబ్బారావు, కామేపల్లి కొండలు, ఏసుబాబు, సత్యం పలువురు పాల్గొన్నారు.

రూ.వెయ్యికోట్ల 'నడికుడి' మార్కెట్ లక్ష్యం

కోల్ట్‌స్టోరేజ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాసు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. దాచేపల్లిలో నూతనంగా నిర్మించిన సహజ కోల్డ్‌స్టోరేజీను ఆదివారం ఆయన ప్రారంభించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు కొప్పుల గిరి, రాచమడుగు ప్రసాద్, తోట శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి నాగరాజు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడారు. పల్నాడు ప్రాంతం నుంచి మిర్చి పంట గుంటూరు తీసుకెళ్లి విక్రయించడం వల్ల అదనపు ఖర్చులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల బాధలు దృష్టిలో పెట్టుకుని నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని గతేడాది ప్రారంభించామని చెప్పారు. ఈ ప్రయత్నం రానున్న రోజుల్లో మంచి ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యార్డులో వెయ్యి కోట్ల రూపాయలు విలువ చేసే మిర్చి క్రయ, విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, నగర పంచాయతీ చైర్మన్ కోప్పుల సాంబయ్య, జడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, మార్కెట్‌యార్డు చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మాజీ ఎంపీపీలు అంబటి శేషగిరిరావు, అంబటి నవకుమార్, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్ సత్తార్, పార్టీ కన్వీనర్లు కోట కృష్ణా, షేక్ సుభాని, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.221కోట్లతో గురజాల తాగునీటి పథకం..

పిడుగురాళ్ల: వాటర్ స్కీమ్‌లో గురజాల నియోజకవర్గం చరిత్ర సృష్టించబోతుందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలతోపాటు 57 గ్రామాలకు రూ.221 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. రెండు నెలల్లో టెండర్లు పిలిపించి, రెండేళ్లల్లో ప్రతి గ్రామంలో ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీటిని అందిస్తామని చెప్పారు. బుగ్గవాగు ద్వారా రూ.300 కోట్లతో భారీ పంపింగ్ ప్రాజెక్టుకు టెండర్లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. టీడీపీ హయాంలో ఒక్క మంచినీటి ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు. పిడుగురాళ్ల పట్టణంలో సుమారు ఆరు వేల ఇళ్లకు పైపు కనెక్షన్లతో తాగునీటిని అందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎండీ గఫార్, మాజీ జడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జంగిటి రామకోటయ్య, మాచవరం మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, దారం లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అప్పటి అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

నరసరావుపేట ఈస్ట్: స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1986–89లో బీఏ చదివిన విద్యార్థులు దాదాపు 33 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి తమ అనుభవాల్ని పంచుకున్నారు. తమ అభ్యున్నతికి కృషి చేసిన అప్పటి అధ్యాపకుల్ని ఘనంగా సత్కరించి గురుభక్తి చాటుకున్నారు. కార్యక్రమంలో అప్పటి కళాశాల అధ్యాపకులు ఎం.ఆర్.కె.మూర్తి, కె.రాజశంకరరావు, బి.శివధర్మశాస్త్రి, ఏ.హరిహరనాథశాస్త్రి, ఈ.ఎం.స్వామి, గ్రంథాలయాధికారి కె.వి.కె.రామారావు, ప్రస్తుత పాలకవర్గ అధ్యక్షుడు కె.వి జయకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమాల్ని పూర్వ విద్యార్థులైన ఎన్‌సీసీ మేజర్ బి.ఎస్.ఆర్.కె. రాజు, బి.వి.ఎస్.కామేశ్వరశాస్త్రి, బి.వి.కామేశ్వరశాస్త్రి, షేక్ కరీముల్లా, ఎ. శ్రీనివాసరావు పర్యవేక్షించారు.